పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పాల్గొన్న పారిశుద్ధ్య కార్మికులు

ప్రజాశక్తి-నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ సునంద ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులను పార్లమెంట సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి సన్మాన గ్రహీతలైన పారిశుద్ధ్య కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఈ ప్రపంచంలో ఇంకెవ్వరు చేయలేరని, వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించే కార్యక్రమం ఉందని జిజిహెచ్ఎస్ కోఆర్డినేటర్ లక్ష్మీ సునంద చెప్పగానే వేరే పనులకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ కార్మికుల సేవలకు కచ్చితంగా విలువ ఇవ్వాలన్న ఉద్దేశంతో ఈ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యానని తెలిపారు.

ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటూ అనునిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజాపక్షాన నిలిచేది సిపిఎం ఒక్కటే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శుక్రవారం నగర నియోజకవర్గం 47, 48వ డివిజన్ శాఖ పరిధిలోని కోటమిట్ట, మెక్లిన్స్ రోడ్డు, జెండా వీధి సెంటర్, మున్సిపల్ క్వార్టర్స్ ప్రాంతాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు మత విద్వేషాలు సృష్టిస్తుందని, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. పరోక్షంగా దళితులపై, మైనార్టీలపై దాడులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్ర విభజన సమయంలో చేసిన హామీలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్ వంటి వాటిని విస్మరించడమే కాకుండా సంస్కరణల పేరుతో రాష్ట్ర హక్కులను కాలరాస్తున్నదన్నారు. అటువంటి పార్టీకి వంత పాడుతున్న వైసిపి, తెలుగుదేశం, జనసేనలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని, లౌకిక పార్టీలైన సిపిఎం, కాంగ్రెస్, ఆమ్ఆద్మీ పార్టీలు బలపరిచిన అభ్యర్థిని ఆదరించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి చంద్రారెడ్డి, జి నాగేశ్వరరావు, పి. సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు ఏ. శ్రీనివాసులు, మూలం ప్రసాద్, కెవి రమణారెడ్డి, నరసింహ, శాఖ కార్యదర్శి అల్లంపాటి శ్రీనివాసులు, జాఫర్, స్థానిక నాయకులు కటారి బాబు, తురక ఈశ్వరయ్య, బి.కొండయ్య, పి.హజరత్ బాబు, ఏ.ప్రసాద్, పి.చిన్న సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం

మాట్లాడుతున్న బుర్రా మధుసూధన్

ప్రజాశక్తి-కందుకూరు

మేదరమెట్ల వద్ద ఈనెల పదో తేది జరుగుతున్న సిద్ధం సభను విజయవంతం చేయాలని కందుకూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక రోడ్డు , భవనాలు అతిథి గృహంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివద్ధి వలన ప్రజల జీవితంలో మార్పులు కనపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టి అవినీతి, పక్షపాత వైఖరి లేకుండా లబ్ధిదారులకు నేరుగా పథకాలను అందించారన్నారు. సిద్ధం సభను యువత, మహిళలు,రైతులు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, జెసిఎస్ కో-ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, రేణమాల అయ్యన్న ,కందగడ్ల వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

కంచె తొలగింపుపై చర్చ..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం కేసరగుంట కాలనీలో మున్సిపాలిటీ స్థలమని రెండు నెలల క్రితం పెన్సింగ్ వేయగా గురువారం రాత్రి ప్రయివేటు వ్యక్తులు దానిని తొలగించడం చర్చించిన అంశంగా మారింది. కందుకూరు కేసరిగుంట కాలనీలో కొందరు వ్యక్తులు విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారని కలెక్టర్కి ఫిర్యాదు చేశారు. దాంతో మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగి సర్వే చేయించి మున్సిపల్ స్థలం ఉన్నట్లు నిర్ధారించి ఫెన్సింగ్ వేశారు. సర్వే చేయించి మున్సిపల్ స్థలం ఉందని నిర్ధారించిన అధికారులు బదిలీ కావడంతో పట్టించుకునే వారు ఎవరు లేదనే ధైర్యంతో రాత్రి పెన్సింగ్ తొలిగించి ఆ స్థలాన్ని చదును చేశారు. తెల్లవారి ఆ స్థలంలో పెన్నింగు లేకపోవటం చూసిన ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. పెన్సింగ్ కోసం ఖర్చు చేసిన లక్షలాది రూపాయలు వృథా అయ్యాయి. గతంలో పని చేసిన మున్సిపల్ కమిషనర్ ఉన్నంతకాలం ఇలాంటి పనులు చేయడానికి సాహసించలేదు. త్యాగరాజు గుడి వద్ద మున్సిపాలిటీ నిధులతో నిర్మించిన వాణిజ్య దుకాణాన్ని ఓ వ్యక్తి ఏకంగా ఆక్రమించారు. మున్సిపల్ అధికారులు చూస్తూ ఉండిపోయారు. కేసరగుంట కాలనీలో స్థలంలో పెన్సింగ్ తొలగించడంపై ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

భూముల కొనుగోలులో అక్రమాలు..!

ప్రజాశక్తి-పొదలకూరు

మండలంలో రెండేళ్ల కిందట జరిగిన పలు భూ కుంభకోణాలు, అక్రమాలపై అప్పటి తహశీల్దార్ తలపుల స్వాతి పై లోకయుక్తాకు ఫిర్యాదు చేసి ఆమెను సస్పెండ్కు కారణమైన తెలుగుదేశం నాయకులు, ప్రస్తుత రెవెన్యూ అధికారుల అక్రమాలపై లోకాయుక్తను ఆశ్రయించారు. పేదల అసైన్డ్మెంట్ భూ పంపిణీలోను, జగనన్న ఇళ్ల స్థలాల కేటాయింపు స్థలాల విషయంలోనూ పలు అవకతవకలు అక్రమాలు జరిగాయని వీటిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఎర్రపల్లి గ్రామానికి చెందిన నేలపాటి పెంచల ప్రసాద్ లోకాయుక్తను ఆశ్రయించారు. వాగులు, వంకలు, కొండపోరంబోకు, మేత పోరంబోకు భూములను, కోర్టు వివాదంలోని భూములను పెద్ద ఎత్తున లంచాలు తీసుకొని అనర్హులైన వారికి అధికారులు నిబంధనలు విరుద్ధంగా కేటాయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేదల అసైన్డ్మెంట్ భూ పంపిణీలో భాగంగా కోట్ల రూపాయల నగదు చేతులు మారాయని, నిబంధనలకు తిలోదకాలు తొక్కుతూ భూములను కేటాయించినట్లు ఆధారాలతో సహా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. మండలంలోని జగనన్న ఇళ్ల స్థలాలకు సంబంధించిన లేఅవుట్లలో కొన్ని ప్రభుత్వ స్థలాలు అయినా, అవి ప్రయివేటు వ్యక్తుల భూములుగా చూపించి ,వన్బీలు పుట్టించి, ఆ భూములను కొనుగోలు చేసినట్లుగా పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడి ఉన్నారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇందులో అధికారుల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆరోపించారు. మండలంలోని ప్రభగిరిపట్నం, ఎర్రబల్లి, నేదురుపల్లి, ఇనుకుర్తి, వావింటపర్తి, బత్తులపల్లి, కొత్త కంబాలపల్లి, మరుపూరు గ్రామాల్లో ఇలాంటి అవకతవకులు ఉన్నట్లు కొన్ని సర్వే నెంబర్లను చూపించారు. సర్వేపల్లి నియోజక వర్గంలోని పొదలకూరు, మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లో జరిగిన పేదలకు అసైన్డ్మెంట్ భూ పంపిణీల సమాచారం అడిగినా ఆయా అధికారులు ఇవ్వకపోవడంపై ఈ ఫిర్యాదులో పేర్కొనడం విశేషం.

సర్పంచ్ "కాల్తిరెడ్డి" సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని మండపం పంచాయతీ సర్పంచ్ కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం (సుబ్బారావు) సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా కొనియాడారు. ప్రముఖ కాటేపల్లిలో వెలసిన శ్రీ కామాక్షి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహా శివరాత్రి వేడుకలకు అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అహ్మద్ బాషా మాట్లాడుతూ సుబ్రహ్మణ్యం గత 20 సంవత్సరాల పై నుంచి ప్రతేడాది శివరాత్రి సందర్భంగా కాటేపల్లిలోని శ్రీ కామాక్షి సమేత చంద్రశేఖర స్వామి దేవస్థానంకు జిల్లా నలుమూలల నుంచి వచ్చే వేలాదిమంది ప్రజలకు ప్రసాదాలు, అన్నదానం చేయడమే కాకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుబ్రహ్మణ్యంను శాలువాతో సన్మానించారు. ప్రజలకు అన్న దానం చేశారు. కార్యక్రమంలో కాల్తి రెడ్డి దినేష్, కాల్తిరెడ్డి ఫణీంద్ర, వైఎస్ ఆర్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా సెక్రటరీ ఎ. సుధీర్ పాల్గొన్నారు.

శివాలయాలు కిట కిట..

ప్రజాశక్తి-పొదలకూరు



మండలంలోని శైవక్షేత్రాలన్నీ భక్తజన సంద్రమయ్యాయి. మహా శివరాత్రి సందర్భంగా సర్వేశ్వరుడిని దర్శించుకుని భక్తులు పరవశించిపోయారు. అభిషేకాలు చేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ప్రతి ఆలయం శివనామస్మరణతో మారుమోగింది. పట్టణంలోని చోళుల కాలంనాటి పురాతన శివాలయంతో పాటు, డేగపూడి, చెన్నారెడ్డిపల్లి, విరువూరు, బిరుదవోలు, అయ్యగారిపాలెం శైవాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిఐ రాంబాబు, ఎస్ఐ డి.రామకృష్ణ తమ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

ప్రజాశక్తి ఉలవపాడు

శివరాత్రి పర్వదినాన మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉలవపాడు మండలంలో శివ క్షేత్రాలన్నీ శివనామశరణంతో భక్తులతో కిటకిట లాడాయి. శుక్రవారం ఉదయం నుంచి మన్నేటికోట గ్రామంలోని గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉవలపాడులోని శ్రీ గంగా పార్వతి వర్ధినీ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూ లంకరణలతో భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించు కున్నారు.కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-లింగసముద్రం



మహాశివరాత్రి సందర్భంగా లింగసముద్రంలోని కోటయ్య సమాధిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు 2001-02లో లింగసముద్రం కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు 75 కేజీలు పులిహోరను భక్తులకుపంపిణీ చేశారు.శుక్రవారం స్థానిక కాంప్లెక్స్ దగ్గర ఏర్పాటు చేసి భక్తులకు అందజేశారు.వరుసగా ఆరు సంవత్సరాల నుంచి భక్తులకు పులిహోర పంపిణీ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చప్పిడి కొండలరావు, ఎర్రజొన్న బాలక్రిష్ణ, సంగా సురేష్, మచ్చా అంకపరాజు, పూరిమిట్ల సాగర్బాబు, మన్నెం బసిరెడ్డి, దాసరి వెంగళరావు, ఆదిరెడ్డి బాలబ్రహ్మారెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

మహాశివరాత్రి సందర్భంగా లింగసముద్రంలోని తిరుమలశెట్టి కోటయ్య సమాధిని, మొగిలిచర్ల దత్తాత్రేయస్వామిని దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.శుక్రవారం తెల్లవారు జామునుండే భక్తులు క్యూలో ఉన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.భక్తుల కోసం లింగసముద్రం,మొగిలిచర్లలో వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయించారు.రెండు చోట్ల ఎంపిపి పెన్నా కృష్ణయ్య,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.అదే విధంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ పెన్నా కృష్ణయ్యతో కలిసి పరిశీలించారు.వీఎన్ఆర్ మిల్క్డెయిరీ వారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వర మిల్క్ డెయిరీ వారి సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.అయప్ప సేవాసమితి వారి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాని పరిశీలించారు..టిడిపి ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు.

నేడు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన భవనంలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

యుటిఎఫ్, సిఐటియు, ఐద్వా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయా సంఘాల నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి శ్రామిక మహిళ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఏ.ఎస్ కుసుమకుమారిలు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమానికి మహిళా ఉద్యోగులు, శ్రామిక మహిళలు, అంగన్వాడీ ఉపాధ్యాయునులు, వర్కర్లు, ఆశా వర్కర్లు, ఆర్టిసి మహిళా కండక్టర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లూరు బిటిఎ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని స్థానిక బాబు జగ్జీవన్ రావు భవన్లో బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి బిటిఎ జిల్లా మహిళా కార్యదర్శి భాగ్యమ్మ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా బిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి.రమేష్, మహిళా కార్యదర్శి మెరిస్టెల్లా హాజరయ్యారు. వేడుకలు ప్రారంభానికి ముందుగా పూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్, మదర్ థెరిస్సా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా వ్యవహరించిన స్వరూప రాణి మాట్లాడుతూ మహిళలకు హక్కులు ప్రసాదించిన డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ను ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకోవాలని, మహిళలకు 8 గంటల పని విధానం అమలు చేయడంలో ఆయన చేసిన కృషి మరువలేని దన్నారు. బాలికలు ధైర్యంతో ముందుకు సాగాలని, సమాజంలో రుగ్మతల రూపుమాపే దానికి బాలికలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. బాలికలను పుట్టనివ్వాలని , బతకనివ్వాలని, చదవనివ్వాలని, ఎదగనివ్వాలని నినదించారు. తర్వాత బిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టి రమేష్ మాట్లాడుతూ బాలికలు, శాస్త్రీయ దక్పథంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. మేరీ స్టెల్లా మాట్లాడుతూ బాలికలు సావిత్రి బాయి పూలే,రమాబాయి, మదర్ థెరిస్సా, ఫాతిమా షేక్ లాంటి మహోన్నత వనితలను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం చదువులో ప్రతిభను కనపరుస్తున్న బాలికలకు బహుమతులు, మరి కొంత మంది మహిళా ఉద్యోగినులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ,ఉపాధ్యక్షులు మనోజ్ కుమర్ ,లక్ష్మయ్య,కార్యదర్శి రఘు, జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నయ్య,అధ్యక్షులు మణి సుబ్బు, ప్రధాన కార్యదర్శిమాస ప్రసాద్, నగర ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున , జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మల కష్ణయ్య, రాజ్ శేఖర్, పద్మ, భారతి, సౌజన్య, శైలజ, వెంకట సిద్ధార్థ,రవీంద్రనాథ్, డానియల్, జయ లక్ష్మి, ప్రసన్నకవిత, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెడ్క్రాస్లో

స్థానిక రెడ్క్రాస్ రక్తనిధి కార్యాలయంలో చిరంజీవి యువత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నాగరత్నం ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు జనసేన వీరమహిళలను శాలువాలతో సత్కరించారు.

నెల్లూరు రెడ్ క్రాస్లో

ఈ సందర్భంగా చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు వై రవికుమార్ మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజం లేదు,ఎక్కడైతే మహిళలు లింగ బేధం లేకుండా పూజించబడతారో అక్కడ సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. ఈ మహిళాదినోత్సవం ముఖ్య ఉద్దేశం ఇప్పటి వరకూ వారు సాధించిన విజయాలు,ఇకనుంచి సాధించు కోవాల్సిన హక్కులు సమాజం లో వారు ఎదుర్కొనే ఇబ్బందులు తెలుపడానికి ఇది ఒక వేదిక కావడం సంతోషమన్నారు.కార్యక్రమంలో సుందర రామిరెడ్డి, గుడి హరి కుమార్ రెడ్డి,గంగిసెట్టి నరసింహా, వీరమహిళలు నందినీ యాదవ్, కస్తూరి, చాముండి రాధమ్మ, భారతీ, రేణుక, ప్రసన్న, ఇందిర,తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీలో

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-కందుకూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శకుంతలని, మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణిని, మహిళా డాక్టర్లను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ ఇంద్రాణి మాట్లాడుతూ సమాజంలో నిరంతరం సేవలందిస్తున్న చక్కా వెంకట కేశవరావు, రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు,చీదెళ్ళ కష్ణ ను డాక్టర్ల తరపున అభినందించారు. కార్యక్రమంలో శ్రీరామసాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్లో

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో

పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణంలో ప్రణవి ఐ హాస్పిటల్ డాక్టర్ ప్రశాంతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్.సి.మంజుల కుమారి మాట్లాడారు.కార్యక్రమంలో రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు ,కృష్ణ,కొత్తూరి నటరాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి రాజేష్ ఆఫీసులో

రాజేష్ ఆఫీసులో

కందుకూరులో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆఫీసులో మహా శివరాత్రి పర్వదినం ,మహిళా దినోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జి.కామేశ్వరమ్మ , పి. సుజాత, ఆర్ పద్మ, పి.సుజాత, శ్రీదేవి, డాక్టర్ శర్మిష్ఠ రెడ్డి, ఎస్కె జానబీ సభకు పెద్దలుగా నిలిచారు. మహిళా దినోత్సవం గురించి ప్రసంగించిన కామేశ్వరమ్మ 92 సంవత్సరాలు వద్ధురాలు అందరూ ఆమెకు పాదాభివందనాలు చేశారు. అనంతరం

కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు

మహిళలందరూ పెద్ద వాళ్లందరినీ పుష్పగుచ్చాలు శాలువాలతో సత్కరించారు.

మహిళలకు అండగా ఉంటాం

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు నాగేశ్వరరావు తెలియజేశారు. టిడిపి కార్యాలయంలో జరిగిన వేడుకలకు పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు కేక్ కట్ చేసి మహిళలకు నాగేశ్వరరావు సతీమణి సౌజన్య తినిపించారు.కార్యక్రమంలో కందుకూరు పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నెల్లూరులో పాల్గొన్న నారాచణ

మహిళలకు భరోసా..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మహిళలకు అన్నింటా సమానహక్కులు కల్పించి, భరోసా అందించిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశంపార్టీయేనని మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీడీపీ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్తో పాటు మహిళానేతలతో కలిసి నెల్లూరు టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో పరిశ్రమల్లో పని చేసే మహిళలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. టైమింగ్, సెక్యూరిటీ, వసతుల్లేక అవస్థలు పడ్డారన్నారని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై 1910లో మహిళలంతా ఏకమై చేసిన ఉద్యమ ఫలితంగానే నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం జరుపుకుంటున్నామని వివరించారు. మొదట ఆదివారం జరుపుకొనే వారని... అయితే అలా కాకుండా అంతర్జాతీయంగా ఒకే రోజు నిర్వహించాలని మార్చి 8వ తేదీన నిర్ణయించారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్టి రామారావు, నారా చంద్రబాబునాయుడు మహిళలకే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహిళాభ్యుదయం జరిగితేనే రాష్ట్రం అభివద్ధి అవుతుందని టీడీపీ ప్రభుత్వం నమ్ముతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్, ఆస్తిహక్కులో సమానవాటా కల్పించింది కూడా తెలుగుదేశంప్రభుత్వమేనని చెప్పారు. మహిళల సమస్యలను చట్టసభల్లో వినిపించే అవకాశం కల్పించేందుకు టీడీపీ పాలనలో ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అనంతరం టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లడుతూ నేడు మహిళలు అన్నీ రంగాల్లో ముందుండడం సంతోషకరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

'బుర్రా'ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

కందుకూరు నియోజక వర్గ వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ను ఆర్అండ్బి గెస్ట్ హౌస్ లో వలేటివారిపాలెం మండలం కాకర్ల వారి పాలెం గ్రామానికి చెందిన బుర్ర మధుసూదన్ యాదవ్ కుటుంబ సభ్యులు పెయ్యల హరికష్ణ,పెయ్యల అనిత, బుర్ర తిరుపతి స్వామి, బుర్ర కుమారి, వినిత, సునిల్లు కలిశారు. వైసిపి నాయకులు ఉన్నారు. వారంతా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-సంగం : చెన్నవరప్పాడు గ్రామంలో రూ.18.80 లక్షలతో నిర్మించిన సిసిరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణాలు పూర్తికావడంతో శుక్రవారం ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం ఉడిపోన్ పేట గ్రామంలో సర్పంచ్ శోభ బాలానాయుడు దాతృత్వంతో ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం నేతృత్వంలో రూ.4లక్షలతో ఏర్పాటు చేసిన వీధిలైట్లను జెడిపి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం రూ.19.50లక్షల జెడిపి నిధులతో నిర్మించి తారురోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. తరుణవాయి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, విలేజ్ హెల్త్‌కేర్ భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. డిప్యూటీ సిఇఒ చిరంజీవి, జెడిపిటిసి రావుల లక్ష్మి మాజీ జెడిపిటిసి తుంగా ఇందుధర్ రెడ్డి, వైసిపి నాయకులు బాల నాయుడు, కోటారెడ్డి, దేవసహాయం చైర్మన్ రవీంద్రబాబు, కొండయ్య, మల్లికార్జున, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకొస్తే టూరిజం అభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి : తెలుగుదేశం అధికారం లోకి రాగానే టూరిజం అభివృద్ధి చేస్తామని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చొప్పాభయాపు చెంచల బాబుయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఘటిక సిద్దేశ్వర క్షేత్రాన్ని పర్యాటక గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఘటిక సిద్దేశ్వరుని దర్శించుకొని మండల నాయకులతో తెలుపుతూ ఎంతో విశిష్ట కలిగి ప్రకృతి రమణీయత ఉన్న ఘటిక సిద్దేశ్వర క్షేత్రాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమన్నారు. పర్యాటక గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. అక్కడ ఉన్న మండలాల్లను ప్రముఖ నాయకుల అధికారులతో సుదీర్ఘ చర్చలు జరిపారు. అనంతరం బయల్దేరి వెళ్లి ప్రకాశం జిల్లా భైరవకోనలోని శివాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ ఉగ్ర నరసింహారెడ్డి, మాగుంట రాఘవరెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు ఆయన పాల్గొన్నారు. ఆయనవెంట ఉదయగిరి, సీతారాంపురం మండలాల కన్వీనర్లు బయన్న, ప్రభాకర్, మాబాషా, చల్ల కొల్లు రమణయ్య, అంబటి మస్తాన్, భాస్కర్ రెడ్డి, బొగ్గవరపు మాలకొండయ్య, శివ నాయకులు అభిమానులున్నారు.

ఆలయాలు ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్ పొర్లుకట్ట ప్రాంతంలోని అరవపాలెంలో ఆలయాలను డాక్టర్ నారాయణ, ఆయన సతీమణి రమాదేవితో కలిసి శుక్రవారం ప్రారంభించారు. గతంలో నారాయణ ఈ ప్రాంతంలో పర్యటించినప్పుడు ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు అరవపాలెంలో ఆలయాల నిర్మాణం కోసం తన సొంత నిధులను వెచ్చించి నిర్మాణాన్ని పూర్తి చేయించారు. ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ అరవపాలెంలో నివసించే ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు ఉండడం దుర్మార్గమన్నారు. నిరుపేదల జీవనోపాధులు మెరుగుపరిచేలా రానున్న టిడిపి ప్రభుత్వంలో ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తా... ఆర్థికసాయంతో పాటు అభివృద్ధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 49వ డివిజన్లో తాను పర్యటిస్తున్న ప్రజల విజ్ఞప్తి మేరకు రెండు ఆలయాలను తన సొంత నిధులు ఇవ్వడం... వాటిని సద్వినియోగం చేసుకునేలా ఆయా ఆలయాల కమిటీల వారు ఎంతో చక్కగా అతి తక్కువ వారి నిర్మాణం పూర్తి చేయడం అభినందనీయమని చెప్పారు. మహాశివరాత్రితో పాటు మహిళాదినోత్సవం రోజునే ఆ రెండు ఆలయాలను ప్రారంభించడం... నిర్వాహకుల ఆహ్వానం మేరకు తాను సతీసమేతంగా విచ్చేసి పూజల్లో పాల్గొనడం మరింత సంతోషంగా ఉందన్నారు. ఇదేవిధంగా నెల్లూరులో సుమారు 50 ఆలయాలకు తన సొంత నిధులను అందజేశామని, అవి వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గృహసారథులతో సమావేశం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని నరుకూరు గ్రామ సచివాలయంలో "మేము సిద్ధం...మా బూత్ సిద్ధం" కార్యక్రమంపై వలంటీర్లు, గృహసారథుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సురేంద్ర బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తమ బూత్ కమిటీల పరిధిలోని ఓటర్లను ఎన్నికల రోజు పోలింగ్ బూత్ కు వారిని రప్పించాలని సూచించారు. వైసిపి ప్రభుత్వ పథకాలను, పనులను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం ఏవిధంగా నిర్వహించాలో, కరపత్రాలు పంపిణీ చేసి ఓటర్లను ఏవిధంగా ఆకర్షించాలో వివరించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని కలవళ్ల గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ మద్దిరాలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలన్న గ్రామస్తుల అభ్యర్థనతో కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తనవంతుగా రూ.2,01,116 విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మన్నం అయ్యప్ప నాయుడు, స్వర్గ మాధవరావు, పచ్చవ శ్రీనివాసులు, గొరిపర్తి సత్యనారాయణ, మాదేపల్లి రామదాసు, అబ్బూరి రమేష్, స్వర్గ వినోద్, అబ్బూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మసీదులో ప్రార్థనలు

ప్రజాశక్తి-కావలి : కావలి వైకుంఠపురంలోని మదీనా మసీదులో శుక్రవారం నిర్వహించిన రంజాన్ మాస ప్రార్థనల్లో కావలి అసెంబ్లీ టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మసీదు కమిటీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. ఎంఎల్‌ఎగా గెలవాలని 'దువా' చేశారు. మసీదు అభివృద్ధికి క్రిష్ణారెడ్డి రెండున్నర లక్షల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం ఆరంభం కానుండటంతో ముందుగా ఈ శుక్రవారం ప్రార్థనల్లోపాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ముస్లింలకు ఒక కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, అలాగే మరో 10 ఎకరాల్లో శ్మశాన వాటిక ఏర్పాటు చేస్తానని తెలిపారు. కావలిలో ప్రశాంత వాతావరణం లేదని, స్వేచ్ఛగా బ్రతికే పరిస్థితులు లేవన్నారు. భయం గుప్పిట్లో జీవిస్తున్న అందరికీ అండగా నిలబడతానన్నారు. ముస్లిం సోదరులను అత్యున్నత స్థానంలో నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నానని, మీరందరూ సహకరించి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని, రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

నేడు ప్రజాసత్తా ఆధ్వర్యంలో సదస్సు

ప్రజాశక్తి-కలిగిరి : ప్రజాసత్తా ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర, నెల్లూరు వారి సహకారంతో నారీ శక్తి ఫిట్ నెస్ రన్ – నారీ శక్తి సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగం శోభనబాబు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కలిగిరిలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో శనివారం ఉదయం 9గంటల నుండి 11గంటలలోగా నారీ శక్తి ఫిట్ నెస్ రన్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం, సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎంఎల్‌ఎ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-విడవలూరు : కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రాపురం గ్రామ పంచాయతీలోని కొత్తపూడి పాతూరు నుండి పెద్దఎత్తున నియోజకవర్గం లోని అన్ని మండలాల వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో పెద్ద ఎత్తున ప్రారంభమైన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ గెలుపు ముఖ్యమంత్రి బహుమతిగా ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. మండల నాయకులు మాట్లాడుతూ ఇది ఎన్నికల ప్రచారంలా లేదని, నల్లపరెడ్డి విజయోత్సవ కార్యక్రమంలా అనిపిస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు కొండూరు వెంకటసుబ్బారెడ్డి, నవీన్ రెడ్డి, అమృత్ రెడ్డి, దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, పుల్లి శ్రీనివాసులు యాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల మహిళా దినోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న ఎస్ మల్లి

బడుగు వర్గాల మహిళలపై అణచివేత

ప్రజాశక్తి-బిట్రగుంట

జగనన్న పాలనలో బడుగు వర్గాల మహిళలను అణిచివేశారని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బోగోలు మండలం రామస్వామిపాలెం యానాది కాలనీలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎస్‌సి, ఎస్‌టి కార్పొరేషన్‌లను మూతవేసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కూడా సొంత పథకాలకు మళ్లించుకొని కోట్ల రూపాయిలు కార్పొరేట్ స్కూళ్లకు వేశారని తెలిపారు. చేయూత అని 45 సంవత్సరాలు పైబడిన మహిళలకు గ్రామానికి ఇద్దరికి రూ.17వేలు ఇచ్చి వారి ముందు గొర్రెలు తోలి ఫొటోలు తీసి రూ.17వేలకు ఒక్క గొర్రె కూడా రాదని తెలిపారు. మహిళలకు వేసే సగం నగదును అప్పుల కింద బ్యాంక్ వారు జమ చేస్తున్నారని తెలిపారు. దళిత, గిరిజన మహిళలపై అత్యాచారాలు జరిగితే ఒక్కరికి కూడా నష్ట పరిహారం సంవత్సరం నుండి ఇవ్వలేద న్నారు. దళిత గిరిజన మహిళల పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. ఈ విధంగా ఆర్థికంగా, సాంఘికంగా వారి హక్కులను అణిచివేశారని తెలిపారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఇళ్లల్లో పనిచేసే తుపాకుల శాంతమ్మ, మణికల రమణమ్మలకు గ్రామస్థులందరూ సన్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ తుపాకుల పొట్టెయ్య, చెంచయ్య, మానికల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళలకు గౌరవం

ప్రజాశక్తి-కావలి : మహిళలకు గౌరవం టిడిపితోనే సాధ్యమని కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కావలి టిడిపి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని టిడిపి, పలు అనుబంధ సంఘాల మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కావలి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. కేకును కట్ చేసి మహిళలకు పంచి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం తెలుగుదేశం పార్టీ విశేషంగా కృషి చేసిందన్నారు. మహిళలకు రిజర్వేషన్లు, మహిళల పేరు మీదనే పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఓర్పు, సహనం కలిగిన వారు మహిళలు అని అన్నారు. మహిళలకు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలను గుర్తు చేశారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ పేరుతో మహిళలు ఉచితంగా సంవత్సరానికి 3 సిలిండర్లు ఇవ్వడం, బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతున్నారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, నియోజకవర్గంలోని పలు విభాగాల మహిళలు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-కావలి : వీరమాతలను కన్న భూమి భారతదేశం అని మరోమారు నిరూపితమైన సందర్భం కోవిడ్ కష్టకాలం అని అనేకమంది తల్లులు తమ బిడ్డలను కరోనా బాధితులకు సేవలందించడానికి ప్రోత్సహించారని రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కార్యదర్శి స్వర్ణలత పేర్కొన్నారు. శుక్రవారం రెడ్‌క్రాస్, టీం సేవియర్స్ సంయుక్త సేవ ఆధ్వర్యంలో మహిళా దినాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. వీరమాతలకు వందనం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన టీం సేవియర్స్ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉల్చికీర్తి ప్రియ మాట్లాడుతూ గత వారం రోజులుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను పురస్కరించుకుని అనేక ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారిణి, విశ్రాంత వ్యాయమ అధ్యపకురాలు కొటేశ్వరమ్మ మాట్లాడుతూ టీం సేవియర్స్, లైవ్స్ బ్లడ్ వరల్డ్, కలాం ట్రస్ట్ తదితర సేవాసంస్థల సభ్యులు రెడ్‌క్రాస్ వాలంటీర్లుగా కరోనా బాధితులకు సేవలందించి ప్రజల మన్ననలు పొందారని, వారిని ప్రోత్సహించిన తల్లులు నిజంగా వీర మాతలని పేర్కొన్నారు. కార్యక్రమంలో 40మంది వాలంటీర్ల మాతృమూర్తులను సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ ప్రసూతి వైద్యులు డాక్టర్ నలినిపద్మ, అభయం శ్రీవాణి, సక్షం నాగమణి, రెడ్ క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, ప్రసంన్నంజనేయులు, సుధీర్ నాయుడు, టీం సేవియర్స్ ప్రణీత్, వినీల్, సౌందర్య దీపిక, భార్గవ్, కౌశిక్, శ్రీను, ధీరజ్, షణ్ముక్, సుశాల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా జర్నలిస్టుకు సన్మానం

ప్రజాశక్తి-బిట్రగుంట : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బోగోలు మండలంలోని వైసిపి కార్యాలయంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో మహిళా జర్నలిస్ట్ ప్రభావతిని బోగోలు మండల సీనియర్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు అంతర్జాతీయ మహిళా దినోత్సవ చారిత్రక ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రామిక మహిళా హక్కుల పోరాటదినం స్ఫూర్తిగా నేటికీ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న స్త్రీ, పురుష జనాభా నిష్పత్తిలో స్త్రీల శాతం చాలా తక్కువగా ఉండటానికి ప్రస్తుత పరిస్థితిలే కారణమని, మహిళల సాధికారత, స్వావలంభనల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని, పోరాడితే పోయేది బానిస సంకెళ్లే అని అన్నారు. కుల, మతాలకు అతీతంగా మహిళలు సంఘటితం కావాల్సిన అవసరాన్ని స్ఫూర్తినిచ్చేలా చెపుతూ నిర్భయ, ఆయేషా మీరా, ఆసిఫాబానో, కావలిలో తస్లీమా బానో ఉదంతాలను తెల్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల శీను, ఎకె సుందర్ రాజ్, తోటపల్లి సాగర్, పాపయ్య, నాయబ్ రసూల్, బొంత సుధీర్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విట్స్ లో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి : స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్ పర్యవేక్షణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించటమేగాక, ఇంటి వద్ద కూడా ఎంతో ఓ ఓర్పుగా మసలుకుంటూ పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ సహాయకారులుగా ఉంటూ కూడా తమ తమ ఉద్యోగాలలో మిన్నగా రాణిస్తు న్నారన్నారు. అనంతరం వెక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేషబాబు, కళాశాల ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ శిరీష, సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ ఈశ్వరయ్య మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడారు. విద్యార్థులను ప్రోత్సాహించే క్రమంలో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్యుషన్ క్విజ్, బాల్ త్రో, కోకో, థగ్ఆఫ్‌వార్ పోటీలు అందరిని అలరించాయి. విజేతలకు బహుమతులు అందజేశారు. వేడుకలను కళాశాలలో జరపడంపై కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి.ప్రత్యూషారెడ్డి తమ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి-కావలి : కావలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెన్షనర్స్ భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. 100మంది మహిళలు, పెన్షనర్స్ పాల్గొన్నారు. సభాధ్యక్షులుగా ఆకుల రమణయ్య, ఉపన్యాసకులుగా సి.శారద అంతర్జాతీయ మహిళా దినోత్సవ చారిత్రక ప్రాముఖ్యాన్ని వివరించారు. శ్రామిక మహిళా హక్కుల పోరాటదినం స్ఫూర్తిగా నేటికీ మహిళాదినోత్సవాన్ని జరుపుకుంటున్నా.. స్త్రీపురుష జనాభా నిష్పత్తిలో స్త్రీల శాతం చాలా తక్కువగా ఉండటానికి ప్రస్తుత ప్రభుత్వాల మతతత్వ పాలన, లింగవివక్ష, మృగాళ్ల దాడులు మహిళల సాధికారత, స్వావలంభనల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ప్రొఫెసర్ శైలజ, అంతర్జాతీయ క్రీడాకారిణి వై.కోటేశ్వరమ్మ, సి.శారద, మహిళా జర్నలిస్ట్ ఎస్.ప్రభావతి, రెడ్ క్రాస్ సేవకురాలు, పద్మావతి, గాయని ఉమాశర్మ, జమాయితే ఇస్లామి ఇ హింద్ కార్యకర్త షేక్.ఫాతిమా, జమున, ప్రియదర్శని మహిళామండలి నిర్వాహకు రాలు, షేక్.ఖాదర్ బీ, తదితర వివిధరంగాల్లో సేవలందించే మహిళలను పెన్షనర్స్ అసోసియేషన్ ఘనంగా దుశ్శాలువాలతో సత్కరించి " పూల మొక్క లను బహుమతిగా అందజేశారు. వై.కోటేశ్వరమ్మ 'ప్రత్యేక విందు'ను ఏర్పాటు చేశారు. చవేరా 'గుడ్డ సంచులను' పంచారు. రాబోయే ఏడాది నుండి మహిళలకు వివిధ పోటీలను నిర్వహించి మరింత విశిష్టంగా మహిళా దినోత్సవం జరుపుతామని అధ్యక్షులు రమణయ్య, సెక్రటరీ సాయిరాం సింగ్ ప్రకటించారు. ఉపాధ్యక్షులు గాయకుడు రమణయ్య, ఉమాశర్మ మహిళా దినోత్సవ స్ఫూర్తి గీతాలను ఆలపించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో పలుచోట్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మదాపురం అంగన్‌వాడీ కార్యాలయంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కళావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అనూష, ఆశా కార్యకర్త టి.వెంకట రమణమ్మ, తదితర మహిళలు పాల్గొన్నారు.

వాసురఘురాంరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

వాసురఘురాంరెడ్డికి సిపిఎం నివాళి

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు మండల రైతు సంఘం మండల కార్యదర్శి వాసు రఘురాంరెడ్డి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ వాసు రఘురాంరెడ్డి అనారోగ్యం, వయోభారంతో మరణించార న్నారు. ఆయన మరణం బాధాకరమని, పార్టీకి తీరని లోటు అని శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా పేద ప్రజల పక్షాన నిలబడిచివరి శ్వాస వరకు సిపిఎం పార్టీలోనే కొనసాగుతూ ప్రజాఉద్యమాల్లో పనిచేస్తూ పేదల కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి రఘురాంరెడ్డి అని తెలియజేశారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అల్లూరు మండలం తరపున జిల్లా కమిటీ తరపున శ్రద్ధాంజలి ఘటిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు. వాసురఘురాం రెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుళ్లూరి గోపాల్, మదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రెహనా బేగం, మండల కార్యదర్శి పాటి భాస్కర్, టౌన్ కార్యదర్శి అబ్దుల్ రషీద్, చింతల వెంకయ్య, నేతగాని రమణయ్య, బత్తల రమణయ్య, తలారి లక్ష్మయ్య, పటాన్ గౌస్ ఖాన్, తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని బిజ్జంపల్లి వాటర్ ప్లాంట్‌ను రిపేర్ చేసి గ్రామస్తుల విద్యార్థుల తాగునీటి సమస్య తీర్చాలని సిపిఎం రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఆయన కలిసి తాగునీటి సమస్య తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా కాకు వెంకటయ్య మాట్లాడుతూ బిజ్జంపల్లిలో మరమ్మతులకు గురైన వాటర్ ప్లాంట్‌ను రిపేర్ చేసి విద్యార్థుల గ్రామస్తుల తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఇప్పటికే ఎన్నోసార్లు మరమ్మతులు గురైన ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి నీటి సమస్య లేకుండా తక్షణ పరిష్కారం చర్యలు చేపడుతున్నామన్నారు. వస్తున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మరమ్మత్తులకు గురైన వాటర్ ప్లాంట్‌ను ఉపయోగంలోకి తెచ్చి గ్రామస్తులకు విద్యార్థులకు తాగునీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

మేకపాటికి సమస్యలను వివరిస్తున్న కాకు వెంకటయ్య

కాకర్ల సురేష్‌ను కలిసిన టిడిపి, జనసేన నాయకులు

ఉదయగిరి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-వరికుంటపాడు

రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు అండదండలతో గెలిచి, మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఉదయగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన కలిశారు. తొలుత వరికుంటపాడు శివాలయంలో శివ పరమాత్ముని దర్శించుకుని కార్యకర్తలతో సమావేశమయ్యారు. రానున్న ఎన్నికలలో తనను ఆశీర్వదించాలని కార్యకర్తలను కోరారు. మెట్ట ప్రాంతమైన మారుమూలన నుంచి వలసలు పోకుండా నివారించడమే తమ ధ్యేయమని అందరి సహకారం ఉంటే ఉదయగిరి కోటపై టిడిపి జెండా ఎగరవేసి పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. జరగనున్న ఎన్నికలలో అందరి సహకారంతో గెలుపు సాధించి ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని కార్యకర్తలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు సుంకర అంజనాద్రి, వెంకటాద్రి మాజీ సొసైటీ చైర్మన్ అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం, కె.వి.ఆర్. టిడిపి యువనాయకులు పేరం సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

స్థానిక వాయినందన ప్రెస్‌రోడ్డులోని కమలగణపతి దేవస్థానం పక్కన ఉచిత మంచినీటి, మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ చలివేంద్రం 34, 37, 39, 40 వార్డుల ప్రజలకు అందుబాటులో ఉంటుందని, అన్ని రహదారులకు మధ్యలో చలివేంద్రం ఉండడం వల్ల వేసవికాలంలో ప్రజలకు అందుబాటులో ఉందని, ప్రజల దాహార్తిని తీరుస్తుందన్నారు. దాదాపు 5 సంవత్సరాలుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ మంచి నీరు, మజ్జిగలతోపాటు ప్రత్యేక సందర్భాలలో రస్నావంటి సీతల పానీయాలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు.

ఈ ఎన్నికల సంవత్సరంలో టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అభినందనలతో, సహకారంతో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో స్థానిక యూత్ సూరిశెట్టి శ్రీకాంత్, స్వప్న, కటారి వెంకటేష్, అమరా వెంకటేష్, సుబ్బారావు, వెల్లంకి ప్రసాద్, పోకల శ్రీరాజ్, లక్ష్మణరావు, నారాయణ, నరసింహ, బొమ్మిరెడ్డి లక్ష్మణ, గుమ్మడి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంటు పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం బట్టేపాడు గ్రామానికి చెందిన **చల్లా శ్రీహరి,** తండ్రి **చల్లా సాగర్ రెడ్డి** కి సంబంధించిన **CSNA 969/1183/2003** నెంబర్ గల డాక్యుమెంట్ పోయినది. **సర్వే నెం.9.23 లో ఎ .3.25 సెం. సర్వే నెం:9.32 లో ఎ .2.00 సెం. మొత్తంగా ఎ.5.25 సెం.ల** కు సంబంధించిన పొలం డాక్యుమెంటు పోయినది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
చల్లా శ్రీహరి, తండ్రి **చల్లా శ్రీ సాగర్ రెడ్డి,**
బట్టేపాడు గ్రామం, ఆత్మకూరు మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్ నెం: **6301118525**

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఉదయగిరి

దుత్తలూరు మండలంలోని దుత్తలూరు సంజీవ శిఖరంపై వెలసి ఉన్న రామలింగేశ్వర స్వామిని శివరాత్రి పర్వదినం సందర్భంగా టిడిపి జనసేన అభ్యర్థి కాకర్ల సురేష్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆలయ లాంఛనాలతో సత్కరించి కాకర్ల సురేష్ గోత్ర నామదేయాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, కాకర్ల సురేష్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కాకర్ల సురేష్ కాసేపు ముచ్చటించారు. మాజీ ఎంపిపి శ్రీకుర్తి.రవీంద్ర బాబు, మాజీ జెడ్‌పిటిసి చీదర్ల.మల్లికార్జున, తదితరులున్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగి పరమ పవిత్ర పుణ్యక్షేత్రం చాబోలు అటవీ ప్రాంతం లోని సిద్ధుల కోనలో వెలసి ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంశుక్రవారం శివ నామస్మరణతో మారుమోగింది. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. వైసిపి రాష్ట్ర సేవాదల్ సెక్రటరీ కృష్ణప్రసాద్ రెడ్డి స్వామివారికి రుద్రాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి కోరికలు కోరుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాధములు స్వీకరించారు. శివాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా కృష్ణప్రసాద్ రెడ్డి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పలు శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వరికుంటపాడు శివాలయం, కాంచెరువు కోటప్ప కొండ, నారసింహాపురం శివాల యం, రామదేవులపాడు గుర్రప్ప కొండ, పెద్దిరెడ్డిపల్లి త్రిపురేశ్వర ఆలయాల్లో ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ పరమాత్ముని దర్శించినందుకు భక్తులు భక్తులు పోటెత్తారు. ఆలయాలు కిక్కిరిశాయి. మధ్యాహ్నం ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులచే గోత్రనామాలతో పూజలు చేయించుకున్నారు.

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్‌ల అధ్యక్షతన టిడిపి – జనసేన ఆత్మీయ సమావేశాన్ని శుక్రవారం నిర్వహిం చారు. టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్యక్రిష్ణారెడ్డి మాట్లా డుతూ 2015లోనే తెలుగుదేశం పార్టీ క్రియా శీలక సభ్యత్వాన్ని తీసుకున్నట్లు తెలిపారు. రాక్షస పాలన అంతమొందించేం దుకు, రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని, మంచి పాలన అందించడానికి రెండు పార్టీలు ఉమ్మడిగా ముందుకు వెళ్తాయన్నారు. జనసేన నాయకు లకు, జనసైనికులకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై ఒక కుటుంబంలో అన్నదమ్ముల వలె కలసి తోడుగా నడుద్దామని, కలసి ఎన్నికల ప్రచారం చేద్దామని, కలసికట్టుగా ఉందామ న్నారు. జనసేన నాయకులు వారి సీట్ త్యాగం చేసి సేవ చేయడానికి ముందుకు వచ్చారని, కాబట్టి జనసేనలోని ప్రతి ఒక్కరినీ గ్రామ స్థాయి నుండి కలుపుకొని పోవాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రతిఒక్కరి మన్ననలు పొందే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. ఒక్క అవకాశాన్ని ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాల న్నారు. ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. గత ఐదు సంవత్సరా లుగా వైసిపి ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. భయం గుప్పిట్లో ప్రజలు ఉన్నారన్నారు. అమృత్ పథకం పైలాన్‌ను మాత్రం కూల్చారని, అమృత్ పథకం పనులు మాత్రం చేపట్టలేదని విమర్శించారు. ఈ వైసిపి పార్టీని తరిమి కొట్టడానికి రెండు పార్టీల నాయకులు సమైక్యంగా ముందుకు వెళుతూ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కావలి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బొమ్మి సురేంద్ర, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వార్డు నాయకులు పాల్గొన్నారు.

In The Court Of The Senior Civil Judge Kavali
H.M.O.P.No. 16 OF 2023

Vishnusetty Prem Kumar ... Petitioner
Vs
Vishnusetty Uma @ Uma Sankari ... Respondent

Notice to Respondent

Vishnusetty Uma @ Uma Sankari, W/o **Prem Kumar,** D/o **Dasari Latha,** Hindu, Aged About 29 Years, R/o A.N.S.S.O. Office, 19th Cross Road, Balaji Nagar, Nellore City, SPSR Nellore District. అను వారికి,

యీ నెంబరున పిటిషనరు U/s 13 (1) (ia) of Hindu Marriage Act 1955 ప్రకారం పై కోర్టులో పిటిషను దాఖలు చేసుకున్నందుకు గాను మీకు నోటీసు నిమిత్తం **తే26-03-2024దికి** వాయిదా వేయబడివున్నది. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుటహాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలసింది. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా: 26-03-2024

ఇట్లు
శ్రీ పోట్లూరు శ్రీనివాసులు, B.Sc., B.L.,
పిటిషనరు తరపు న్యాయవాది,
కావలి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

In The Court Of The Senior Civil Judge Gudur
O.S.No. 249 OF 2011

Between :
1. **Modu Leelamma**
2. **Modu Chandra Sekhar**
3. **Modu Gangadhar Rao** ... Plaintiffs

Vs

1. **Bayya Rajamma** (Died) @ **Padmamma**
and 6 others ... Defendants

Notice

To,
D5. Bayya Madhu, Son of Late **Kondaiah,** residing at D.No.20-1-208, Tirusupet, Kondadibba, Mulapet, Nellore City, SPSR Nellore District.
D6. Kadiri Manjula, Wife of **Seenaiah,** residing at D.No.20-1-208, Tirusupet, Kondadibba, Mulapet, Nellore City, SPSR Nellore District.
D7. Pillimitla Santhi, Wife of Late **Kodanda Ramaiah,** residing at D.No.20-1-208, Tirusupet, Kondadibba, Mulapet, Nellore City, SPSR Nellore District.

యీ నెంబరు కేసులో వాదులు మీ మీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే18-03-2024దికి** వాయిదా వేయబడివున్నది. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుటహాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

బోమిడి సంజీవయ్య, B.A., B.L.,
వాదుల తరపు న్యాయవాది,
గూడూరు.

III JUDGE
BEFORE THE MOTOR ACIDENTS CLAIMS TRIBUNALS AT CHENNAI
M.C.O.P.No. 3370 OF 2023

ARUMUGAM ... Petitioner
-vs-
1. **COSMO CARRYING PVT.LID.,**
2. **ROYAL SUNDARAM GENERAL INSURANCE COMPANY LIMITED.,** ... Respondents

Notice to 1st Respondent

COSMO CARRYING PVT. LID.,
(Rep. By **KHAJA WARIS KHAN**)
Flot No.17, Block No.32, Auto Nagar,
Vasanthalipuram, Hayath Nagar,
Ranga Reddy, Telangana - 500 070.

Please take notice that the above case has been posted on 19.03.2024 at 10.30 am., before this Hon'ble Court for your appearance, so make necessary arrangement for your appearance before this Hon'ble Court in person or through your Pleader failing which the matter will be decided in your absence.

P.C.RAMPRASAD
COUNSEL FOR PETITIONER